# కర్నూలు | నంద్యాల వార్త

17 సెప్టెంబర్ 2025 బుధవారం పేజీలు 4


## వక్ఫ్‌చట్టంపై సుప్రీం తీర్పును స్వాగతించిన.. మైనార్టీ మంత్రి ఎన్ఎండి.ఫరూక్

- చంద్రబాబు కృషితోనే జెపిసి దృష్టికి వక్ఫ్ చట్టసవరణలు
- మూడు అంశాలపై సుప్రీం కోర్టు స్టే

**నంద్యాల, సెప్టెంబరు 16, ప్రభాతవార్త ప్రతినిధి :**
వక్ఫ్‌చట్టంపై సుప్రీంకోర్టు మధ్యంతర తీర్పును స్వాగతిస్తున్నట్లు రాష్ట్రన్యాయమైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి.ఫరూక్ మంగళవారం అమరావతిలో విడుదల చేసిన ఒక పత్రికాప్రకటనలో పేర్కొన్నారు. గతంలో కేంద్రప్రభుత్వం కొత్తగా తీసుకుని వచ్చిన వక్ఫ్‌చట్టం సవరణలపై ముస్లిం వర్గాల్లో నెలకొన్న ఆందోళనను దృష్టిలో ఉంచుకుని వారి మనోభావాలకు అనుగుణంగా వక్ఫ్ చట్టంను జెపిసి దృష్టికి వెళ్లేలా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేశారని ఫరూక్ పేర్కొన్నారు. అప్పుడు జెపిసి కొన్ని అసమంజస సవరణలను తొలగించగా, నేడు సుప్రీంకోర్టు మధ్యంతర



తీర్పులో మిగిలిన అసమంజస సవరణలపై స్టే విధించిందన్నారు. వక్ఫ్ చట్ట సవరణల అమలుపై సుప్రీంకోర్టు మధ్యంతర తీర్పును వెల్లడించి రాజ్యాంగపరంగా కల్పించిన హక్కులను కాపాడి, తన ఔన్నత్యాన్ని చాటిచెప్పడంతో ప్రజల విశ్వాసాన్ని గెలిచిందన్నారు. వివాదస్పద ఆస్థిని కలెక్టర్ విచారణ చేసి అనుమతిస్తే తప్ప అది వక్ఫ్ ఆస్తిగా పరిగణించబడదన్న సవరణ, అయిదేళ్లుగా ఇస్లాం పాటిస్తున్న వ్యక్తి మాత్రమే వక్ఫ్‌కి దానం చేయగలడు అనే సవరణపై స్టే విధించడం జరిగిందన్నారు. సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్‌లో, ముస్లిమేతర సభ్యులు నలుగురు కంటె ఎక్కువ ఉండకూడదని, అలాగే రాష్ట్ర వక్ఫ్ బోర్డులలో ముస్లిమేతర సభ్యులు ముగ్గురు కంటె ఎక్కువ ఉండకూడదని, వీలైనంతవరకు ముస్లింనే రాష్ట్ర వక్ఫ్‌బోర్డు సిఇఒగా నియమించాలని సుప్రీంకోర్టు చెప్పిందని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం మైనార్టీలసంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు మంత్రి ఫరూక్ తెలిపారు.

## డంప్ యార్డులో పారవేస్తున్న.. ఉల్లి..!

- మార్కెట్ యార్డు నుంచి ఉచితంగా ఎత్తుకెళ్తున్న స్థానికులు
- రైతులందరికీ దక్కని ప్రభుత్వ మద్దతు ధర
- నగర శివారులలో పారవేస్తున్న వైనం
- మార్కెట్ యార్డ్ నిర్వహకుల వైఫల్యమే కారణమా..





**రైతన్న చెమటోడ్చి పండించిన ఉల్లి పంట లో అధిక భాగం డంపు యార్డ్ కు చేరుతోంది. అంతేకాక మార్కెట్ యార్డ్ లో ప్రజలు ఉచితంగా తీసుకెళ్తున్నారు. మరి ప్రభుత్వం మద్దతు ధర ఇస్తున్నప్పటికీ ఈ సమస్యలు ఎందుకు వస్తున్నాయి.. అదే మార్కెట్ యార్డ్ నిర్వహణ వైఫల్యం.. అక్షరాల మార్కెట్ యార్డ్ అధికారులు ఉల్లి పంట కొనడం, అమ్మడంలో పూర్తిగా వైఫల్యం అయ్యారని చెప్పవచ్చు. ఒక దశలో ప్రభుత్వం మద్దతు ధర ఇస్తున్నప్పటికీ.. అందరు రైతులకు ఆ మద్దతు అందక తెచ్చిన పంటను ఊరు బయట పారేసి వెళ్తున్నారు.**



**కర్నూలు అర్బన్ సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:**
కర్నూలు మార్కెట్ యార్డ్ కు భారీ ఎత్తున ఉల్లిగడ్డలు వస్తున్నాయి. రైతులు తెస్తున్న ఆ పంటను సకాలంలో కొనడం, ఇతర ప్రాంతాలకు తరలించడంలో మార్కెట్ కమిటీ అధికారులు విఫలమయ్యారు. ఇతర ప్రాంతాల్లో కూడా ఉల్లిగడ్డ ఉల్లి పంట భారీగా వచ్చిందని అందుకే ఈ పరిస్థితి వచ్చిందని అధికారులు చెబుతున్నారు. ఏది ఏమైనా ధర పడిపోవడంతో ప్రభుత్వం స్పందించి సకాలంలో క్వింటాలుకు రూ.1200 ధర నిర్ణయించింది.



2లో

## మురుగు ఉన్న ఉల్లిగడ్డలను తెస్తే.. కొనుగోలు చేయరు

**కర్నూలు అర్బన్ సెప్టెంబర్ 16 ప్రభాతవార్త :**
కర్నూలు మార్కెట్ యార్డు కు డా,, బి. నవ్య, జిల్లా జాయింట్ కలెక్టర్ వారు మార్కెట్ యార్డు నందు మార్క్ ఫెడ్ వారు కొనుగోలు చేసిన ఉల్లి నిల్వల వేలం పాట నిర్వహణను పరిశీలించారని. తేది: 15.09.2025న మార్క్ ఫెడ్ వారు కొనుగోలు చేసిన 10022 క్వింటాళ్ళ ఉల్లిగడ్డలలో 2000 క్వింటాళ్ళను రాష్ట్రంలోని వివిధ రైతు బజార్లకు పంపడమైనది. మిగిలిన 8022 క్వింటాళ్ళ ఉల్లిగడ్డలకు తేది: 16.09.2025న బహిరంగ వేలము నిర్వహించామని. బహిరంగ వేలము నందు హోల్ సేల్ మరియు రీటైల్ వ్యాపారస్థులు పాల్గొని 6588 క్వింటాళ్ళ ఉల్లిగడ్డలను కొనుగోలు చేశారని మరియు 1434 క్వింటాళ్ళ ఉల్లిగడ్డలకు ఎవ్వరూ వేలం పాడలేదనీ బహిరంగ వేలము నందు రూ.50/ నుండి రూ.360/ వరకు ధర పలికినది మార్కెట్ యార్డ్ ఎంపిక శ్రేణి కార్యదర్శి ఆర్. జయలక్ష్మి తెలిపారు. రైతు సోదరులకు తెలియజేయడము ఏమనగా, మీరు మార్కెట్ యార్డుకు ఉల్లిగడ్డల పంట అమ్మకమునకు వచ్చేటప్పుడు మీ యొక్క సరుకును ఆరబెట్టుకొని, గ్రేడింగ్ చేసి, మురుగులు లేకుండా నాణ్యమైన సరుకును తీసుకొనిరావలెను. నాణ్యము లేకుండా మురుగు ఉన్న ఉల్లిగడ్డలను తెచ్చిన యెడల మార్కెఫెడ్ వారు కొనుగోలు చేయరని తెలియజేయడమైనది. రైతులు తప్పని సరిగా ఈపంట నమోదు ఒరిజనల్ సర్టిఫికేట్, ఆధార్ కార్డు, పొలం పాసుపుస్తకము మరియు బ్యాంకు అకౌంట్ పుస్తకము జిరాక్సు కాపీలు వెంట తీసుకొనిరావలసినదిగా తెలియజేయడమైనది.



## రాకీబ్ కుటుంబాన్ని ఆదుకుంటాం
### - జిల్లా కలెక్టర్

**నగరంలోని కీర్తి హైస్కూల్‌లో గోడ కూలి విద్యార్థి రాకీబ్ మృతిచెందడం జరిగిన నేపధ్యంలో బాధిత కుటుంబానికి జిల్లా కలెక్టర్ డా.అట్లాడ సిరి ఫోన్‌చేసి పరామర్శించారు. జరిగిన ఘటన చాల బాధరకమైందని దిగ్భ్రాంతికి గురిచేసిందని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.**

**కర్నూలు విద్య, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:**
ఘటన జరిగిన స్కూల్‌పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పారు. కుటుంబానికి అండగా ఉంటామని ఇంటిస్థలం కూడ మంజూరు చేయాలని ఆర్డీఒను అదేశించారు. చేయూత ఇవ్వడమే కాకుండా భవిష్యత్తులో ఎంతవరకు చదువుకుంటే అంతవరకు పిల్లలను చదివించే బాధ్యత తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హామి ఇచ్చారు. బాధిత కుటుంబ సభ్యులు పిల్లవాడికి జరిగిన ప్రాణనష్టం ఏవరికి జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌నుకోరగా ఘటనలు పునరావృతం కాకుండా అన్నిచర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామి ఇచ్చారు. అలాగే జిల్లా విద్యాశాఖాధికారిని తమ రెండవ కుమారుడిని ఆ స్కూల్‌లో చదివించలేని వేరే స్కూల్‌కుమార్చాలని తమది నిరుపేద కుటుంబమని దయచేసి మాకు న్యాయంచేయాలని బాధితకుంబం కోరారు. ఈనెల 19న అమరావతిలో మెగా డిఎస్సీ కార్యక్రమం అయినపోయిన వెంటనే బాధితకుటుంబానికి కలిసి న్యాయం జరిగేలా చేస్తామని తెలిపారు. జిల్లాలో ఇలా పాతబడిన స్కూల్స్‌కు సంబంధించి స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అదేశించారు.



## పగిడ్యాల సింగిల్‌విండో మాజీ డైరెక్టర్ బండి భాగ్యమ్మ మృతి

: మృతి చెందడంతో కన్నీరు మున్నీరైన కుటుంబ సభ్యులు
: ఎంఎల్‌ఏ గిత్త జయసూర్య, గౌరు వెంకటరెడ్డి నివాళ్ళు

**పగిడ్యాల, సెప్టెంబరు 16, ప్రభాతవార్త :**
నంద్యాల పార్లమెంటు టిడిపి ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి ముఖ్య అనుచరుడు నందికొట్కూరు మార్కెట్‌యార్డు మాజీ డైరెక్టర్ సీనియర్ టిడిపి నాయకులు బండి జయరాజు మాతృమూర్తి పగిడ్యాల సింగిల్‌విండో మాజీ డైరెక్టర్ బండి భాగ్యమ్మ (83) సోమవారం రాత్రి నెహూనగర్‌లోని అమె స్వగృహంలో మృతి చెందిింది. సమాచారం తెలియడంతో



కుటుంబసభ్యులు బంధువులు కన్నీరుమున్నీరయ్యారు. కాలనీలో విషాదచాయలు అలుముకున్నాయి. మృతి చెందిన సమాచారం తెలియడంతో మంగళవారం ఎంఎల్‌ఏ గిత్త జయసూర్య, నందికొట్కూరు టిడిపి ఇన్‌చార్జ గౌరు వెంకటరెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ వీరం ప్రసాద్‌రెడ్డి, డైరెక్టర్ మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, జూపాడబంగ్లా మండల టిడిపి అధ్యక్షుడు గుండ్రెడ్డి మోహన్‌రెడ్డి, బన్నారు సింగిల్ విండో అధ్యక్షుడు పిక్కిలి శ్రీనివాసులు, తర్తూరు రంగనాథస్వామి దేవస్థానం ధర్మకర్త నారాయణరెడ్డి, టిడిపి నాయకులు లోకానందరెడ్డి, హేమసుందర్రాజు, గిరీష్‌రెడ్డి, అల్లూరు రవి భాగ్యమ్మ భౌతికకాయాన్ని సందరి ్శంచి పూలమాలలువేసి నివాళ్ళుఅర్పించారు. గౌరు వెంకటరెడ్డి బండి జయరాజు, ఆయన సోదరుడు అనంపురం జిల్లా రిజిస్ట్రార్ బండి శ్రీనివాసులు కుటుంబసభ్ యలను ఓదార్చారు. ధైర్యంగా వుండాలనీ తెలిపారు. భాగ్యమ్మ మృతికి సంతాపంతోపాటు కుటుంబసభ్యులకు తమ ప్రగాఢసానుభూతి తెలిపారు. అదేవిధంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు యం.నాగేశ్వరావు, నాయకురాలు ఈశ్వరయ్య, నాయకులు గోపాల్, జనసేన నియోజకవర్గం బాధ్యులు నల్లమల రవికుమార్, మాల మహానాడు నాయకులు స్వామిదాసు గారి రవికుమార్, డాక్టర్ వెంకటేశ్వర్లు, నాగేంద్ర, శ్రీనివాసులు, దామగట్ల ఉపసర్పంచ్ కేడెం ఏసురత్నం, మల్‌రెడ్డి రవికుమార్, టిడిపి నాయకులు సగినేల వెంకటరమణ, తెలుగు వెంకటేశ్వర్లు విశ్రాంత తహశీల్దార్ యం.చెన్నయ్య, మాలమహానాడు నాయకులు పబ్బతి శివప్రసాద్, నాయకులు అచ్చుగట్ల నాగేష్, డాక్టర్ చంద్రశేఖర్, బండి భాగ్యమ్మ భౌతికకాయాని ్న సందర్శించి పూలమాలలువేసి నివాళ్ళుఅర్పించారు. మృతికి సంతాపంతోపాటు కుటుంబసభ్యులకు తమ ప్రగాఢసానుభూతి తెలిపారు. మంచితనానికి మారుపేరు బండి భాగ్యమ ్మ అనీ అమె మృతిపట్ల స్థానిక మహిళలు, పలువురు విచారం వ్యక్తం చేశారు. రాజకీయపార్టీలకు, కులమతాలకు అతీతంగా కుటుంబసభ్యులు బంధువులు దహనసంస్కారంలో పాల్గొని కడసారి బండి భాగ్యమ్మకు కన్నీటి వీడ్కోలు తెలిపారు.



## నగరాన్ని స్మార్ట్ సిటీగా.. తీర్చిదిద్దే ప్రతిపాదనలు..!

: నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్

**కర్నూలు కార్పొరేషన్. సెప్టెంబర్ 16. ప్రభాతవార్త :**
కర్నూలు నగరాన్ని ఆధునిక సౌకర్యాలతో కూడిన స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేసేందుకు కీలకమైన ప్రతిపాదనను రూపొందిస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ తెలిపారు. మంగళవారం ఆయన సీతారాం నగర్, కొత్తపేట, అశోక్ నగర్‌తో పాటు పలు ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రజల భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని ముఖ్యమైన ఏడు అంశాలపై ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపే ప్రక్రియ జరుగుతోందని, వీటిలో ఫ్లైఓవర్ల నిర్మాణం, ఔటర్ రింగ్ రోడ్డు, ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీటి సరఫరా, భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, పచ్చదనం కోసం పార్కుల అభివృద్ధి, యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించేందుకు 'ఖేలో ఇండియా' మైదానాల అభివృద్ధి వంటి అంశాలు ఉన్నాయని వెల్లడించారు. అదేవిధంగా సామాజిక, సాంస్క ృతిక కార్యక్రమాలకు అనుకూలంగా 10,000 సీటింగ్ సామర్థం గల బహుళోపయోగ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కూడా ప్రతిపాదనలో ఒక ప్రధాన భాగంగా ఉందన్నారు. ఈ ప్రతిపాదనలు అమలులోకి వస్తే కర్నూలు నగరం కొత్త రూపురేఖలు



సంతరించుకొని స్మార్ట్ సిటీ ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చెందుతుందని కమిషనర్ విశ్వనాథ్ గారు విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఇంచార్జి ఎస్ఈ శేషసాయి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఎంఈ మనోహర్ రెడ్డి, డిసిపి వెంకటరమణ, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ అంజాద్ బాష, డిఈఈ గిరిరాజ్, ఏఈ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీ శక్తి పథకం విజయవంతంగా.. అమలు అవుతుంది

: ఎంపీ నిధుల నుంచి జిల్లాలోని బస్టాండ్లలో ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేస్తా...: ఎంపీ



**కర్నూలు సెప్టెంబర్ 16 ప్రభాతవార్త ప్రతినిధి :**
జిల్లాలోని ప్రతి నియోజకవర్గ హెడ్ క్వార్టర్స్ లోని బస్టాండ్లలో తన ఎంపీ నిధుల నుంచి ఆర్వో ప్లాంట్స్ ఏర్పాటు చేస్తానని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు... ఆర్టీసీ రాయలసీమ జోనల్ చైర్మన్ పూల నాగరాజు తో కలిసి కర్నూలు నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ ని అయన తనిఖీ చేశారు..ఈ సందర్భంగా బస్టాండులో కల్పిస్తున్న సౌకర్యాలు, సమస్యల పై అడిగి తెలుసుకున్న ఎంపీ, ఉచిత బస్సు ప్రయాణ పథకం పై మహిళా ప్రయాణికులతో మాట్లాడారు... అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో స్త్రీ శక్తి పథకం విజయవంతంగా అమలవుతుందన్నారు... ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలు లబ్దిపొందుతున్నా రన్నారు... జిల్లాలో రోజుకు దాదాపు 35 నుంచి 40 వేల మంది దాకా స్త్రీ శక్తి పథకాన్ని వినియోగించు కుంటున్నారన్న ఎంపీ, ఆర్టీసీ బస్టాండ్ ను మరింత అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు... ఈ కార్యక్రమంలో డి.ఎస్.ఎం.ఎస్ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్, ఆర్టీసీ ఆర్.ఎం శ్రీనివాసులు, డిపో 1 మరియు డిపో 2 మేనేజర్లు మరియు అధికారులు పాల్గొన్నారు...

## పెట్రోల్ బంకుల్లో.. మోసాలు..!

- వాహనదారులకు చిల్లులు..
- కల్తీ పై నిబంధనలు పాటించని యాజమాన్యం ..
- పెట్రోల్ బంకుల్లో సౌకర్యాలు గాలికి



**నానాటికి పెరిగి పోతున్న పెట్రోలు, డీజర్ ధరలతో వాహనదారులు చుక్కలు చూస్తున్నారు. ఏటేటా చమురు ధరలు పెరిగిపోతూనే ఉన్నాయి. చమురు ధరల తగ్గుతున్న పాపాన పోలేదు. పెరగుతున్న ధరలు మార్కెట్లో అన్ని రకాల వస్తువుల ధరల పెరుగుదల పై ప్రభావం చూపుతు న్నాయి. ఎటొచ్చి వినియోగ దారులే అన్ని రకాలుగా నష్ట పోతున్నారు. పెట్రోల్, డీజిల్ ధరల పెరుగు దల ఒక ఎతైతే బంకుల్లో జరుగుతున్న మోసాలు మరో ఎత్తు. జరిగే మోసాలకు వాహనదారులు ఆర్థికంగా నష్టపోతున్నారు.**

**కర్నూలు సెప్టెంబరు 15 ప్రభాతవార్త ప్రతినిధి:**
చక్రం తిరగాలంటే ఇంధనం తప్పనిసరి. పెట్రోల్, డీజల్ లేనిదే వాహనాలు ముందుకు కదిలే పరిస్థితి లేదు. ఈ అవసరాన్ని ఆసరాగా చేసుకుని పెట్రోల్ బంకుల యజమానులు రక రకాలుగ మోసాలు చేస్తూ ఆర్థిక దోపిడి ఖికి పాల్పడుతున్నారు. తమ దోపిడికి యధేచ్ఛగా కొనసాగిస్తున్నారు. ఈ మోసాలను అరికట్టాల్సి న తూనికలు కొలతల శాఖ అధికారులు నిమ్మకునీరేత్తినట్లు వ్యవహరిస్తున్నారు. మాముళ్ళకు మరిగి రెగ్యులర్ తనిఖిలకు తిరోధకాలిచ్చి అంతా సజావుగ ఉన్నట్లు సర్టిపై చేస్తున్నారు. బంకు యజమాని నుండి పంపింగ్ బాయ్ వరకు మోసాలు చేస్తున్నారు. ఆయా పెట్రోలియం కంపెనీలు ఇచ్చే కమీషన్ కాదని బంకుల యజమానులు, పెట్రోల్, డీజీల్ కల్తీలకు పాల్పడుతున్నారు. పెట్రోల్‌ను (నాప్తాతో) పెట్రో కెమికల్ తో కల్తీ చేస్తున్నారు ఇది అచ్చం పెట్రోల్ లానే ఉంటుం ది. అంతేకాకుండా కిరోసిన్, ఆల్కాహాల్ మిశ్రమంతోనూ పెట్రోలు విక్రయిస్తున్నారు. అలాగే డీజల్‌ను తేలికాటి హైడ్రో కార్బన్లు, కిరోసిన్, పామాయిల్, విజిటబుల్ నూనెలను కలిపి కల్తీ చేస్తున్నారు. వినియోగదారులు ఈ కల్తీని గుర్తించాలంటే ఖిపిల్టర్ పేపరుఖి తో గుర్తించవచ్చు. ఈ పేపరును ప్రతి పెట్రోలుబంకులో వినియోగదారులకు అందుబాటులో ఉంచాలి. అయితే ఈ పేపర్లను ఎక్కడా బంకు యజమానులు అందు బాటలో ఉంచుతున్న దాఖలాలు లేవు. వినియోగ దారుడికి పెట్రోల్, డీజల్ పై కల్తీ ఉందని అనుమానం వస్తే ఈ పేపరు ద్వార కల్తీ ఉందా ? లేదా? అని నిర్ధారించుకోవచ్చు. ఆ పేపరు పై ఒక చుక్క పెట్రోల్ వేస్తే ఒక రెండు నిమిషాల్లో ఆరిపోతుంది. అలా ఆరి పోయినప్పుడు ఆ పేపరు పై ఎలాంటి మరక ఏర్పడక పోతే అది కల్తీ లేదని లెక్క . మరక ఉంటె అది కల్తీ అని నిర్ధారించు కోవచ్చు. 1986 వినియోగ దారుల హక్కుల పరిరక్షణ చట్టం ప్రకారం ప్రతి పెట్రోల్ బంకులో ఈ, పేపరును అందుబాటులో ఉంచాలి. కల్తీ పెట్రోల్, డిజల్ వాడకంతో వాహనాల మన్నిక కాల వ్యవది హరించుకుపోతుంది. ఫ్యూయల్ డిస్పెన్సింగ్ మిషన్లకు అమర్చే ఎలక్ట్రానిక్ చిప్స్ అమరికలో కూడా మోసాలు జరుగుతున్నాయి . తూనికలు కొలతల శాఖ అధికారులు రెగ్యులర్ తనిఖీలు చేస్తూ చిప్స్‌ను అమర్చుతారు. అయితే అధికారలు, యజమానులు కలిసి చిప్స్ లో మోసాలు చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాను. అంతే కాకుండా పెట్రోలులో సాంద్రత (డెన్సిటీ ) 730 నుండి 800 మధ్య ఉండాలి. అలాగే డీజీల్ లో 830 900 ఉండాలి. అంతా కన్నా తక్కువ ఉన్న ఎక్కువ ఉన్న అది కల్తీ అని గుర్తించాలి. యజమానుల మోసాలతోపాటు పంపింగ్ బాయిలు కూడా మోసాలు చేస్తున్నారు. కర్నూలు జిల్లా అంతటా ఇలాంటి మోసాలు చేస్తున్నారు. అందుకే వాహన యజమానులు పెట్రోల్, డీజల్ ఫిల్ చేసే ముందు ఫ్యుయల్ మీటర్ "0"లో ఉందా లేదా చూసుకోవాలి. జీరోకాకుండా మరో మొత్తం చూసుకోక పోతే అంతే మొత్తం లో నష్ట పోవాల్సి వస్తుంది. ఆలాగే సింథిటిక్ హైస్పీడ్ ఆయిల్ పంపు చేస్తున్నాడా? అనే విషయాలు గమనించాలి. ధరను చూసుకోవటం మంచిది. ఇదీలా వుంటే పెట్రోల్ బంకుల్లో వాహన వినియోగ దారులకు కనీస సౌకర్యాలు కల్పించాల్సి న బాధ్యత బంకు యజమానులపై ఉంది. తాగేందుకు నీరు అందుబాటులో ఉంచాలి. మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలి.. కానీ చాలా చోట్ల బంకు యజమానులు ఈ నిబంధనలు పాటించటం లేదు.

## పశువుల ఆరోగ్యం కోసం ప్రత్యేక చర్యలు

**ప్యాపిలి సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:**
పశువుల ఆరోగ్యం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాష్ రెడ్డి అన్నారు. పట్టణ పశువైద్యశాలలో మంగళవారం గాలికుంటు వ్యాధి నిరోధక టీకా కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కోట్ల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల ఆర్థిక పరిస్థితి బలోపేతానికి పశుసంవర్ధక రంగం తోడ్పడుతుందని తెలిపారు. గాలికుంటు వ్యాధి నిర్మూలన కోసం టీకా కార్యక్రమం ఎంతో ప్రయోజనకరమని, ప్రతి రైతు తన పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని కోరారు. పశువులకు సోకే వ్యాదుల నివారించడానికి పశు వైద్యులు కృషి చేయాలని ఆదేశించారు. రైతులు కూడ వ్యవసాయంతో పాటు పాడి పెంపకాన్ని చేపట్టి ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు. పాడి పరిశ్రమ అభివృద్ధి కోసం ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అధికారులు, టిడిపినాయకులు, అంకిరెడ్డి, శ్రీనివాసులు, ఖాజాపీరా, లక్ష్మీనారాయణ యాదవ్, గొల్ల రామ్మోహన్, ఎస్కే.వలీ, చల్లా వీరా, కొంగనపల్లి మధు, చల్లదీప్ రైతులు తదితరులు పాల్గొన్నారు...



# తెదేపా ప్రభుత్వంపై వైకాపా నాయకులు బురద చల్లడం మానుకోవాలి..

**వెల్దుర్తి, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త :** ఉల్లిరైతులందరికి క్వింటాలుకు రూ.1200 మద్దతు ధర ప్రకటించి మేలు చేస్తున్న తెదేపా ప్రభుత్వంపై వైకాపా నాయకులు బురద చల్లడం మానుకోవాలని తెదేపా మండల కనీ ్వనర్ టిఇ.బలరాంగౌడ్,వెల్దుర్తి సొసైటీ అధ్యక్షులు,మండల తెదేపా యువనాయకులు బొమ్మన రమాకాంత్‌రెడ్డి,నాయకులు రామళ్లకోట రామక్రిష్ణఆచారి,పుల్లగుమ్మివెంకటేశ్వరరెడ్డి,రామచంద్రనాయుడు అన్నారు.స్థానిక బొమ్మన శివశంకర్‌రెడ్డి (తెదేపా కార్యాలయం)స్వగృహంలో మంగళవారం వారు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు ఆదేశాల మేరకు ఈ సమావేశం ఏర్పాటుచేశామన్నారు.మండలంలోని చెరుకులపాడు గ్రామపంచాయతీ



కొసనాపల్లి గ్రామంలో గత రెండు రోజుల కిందట రైతు కురువ రామచంద్రుడు కుటుంబకలహాల కారణంగా ఆత్మహత్య చేసుకున్నాడని అయితే పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి ఆ కుటుంబాన్ని పరామర్శించేందుకు వచ్చి రాష్ట్ర ప్రభత్వం ఉల్లి రైతులకు గిట్టుబాటు ధర కల్పించకపోవడంతో ఆత్మహత్య చేసుకున్నాడని ప్రకటన చేశారన్నారు.ఇందులో వాస్తవం లేదన్నారు.మీ నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి శవాలపై రాజకీయాలు చేశారని మీరు అలాకాకుండా వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు రాష్ట్రంలో ఒకవైపు అభివృద్ధిపనులు చేస్తూనే రైతులకు మేలు జరిగే పనులు చేస్తున్నారన్నారు.రైతులకు రైతుభరోసా ఇదివరకే ఇచ్చామన్నారు.మహిళలకు ఉచితబస్సు స్త్రీశక్తి పథకం అమలు చేస్తున్నామన్నారు.ఆటోడ్రైవర్లకు వాహనమిత్ర కింద రూ.15వేలు దసరాకు ఇవ్వనున్నామన్నారు.ఇలా ఎన్నో సంక్షేమపథకాలు అమలు చేస్తున్నామన్నారు.మంచిపనులు చేసుకుంటూ ప్రజల మన్ననలు పొందాలని,ఇలా అవాస్తవాలు మాట్లాడి తెదేపాను అభాసుపాలు చేయకూడదన్నారు.

## డంప్ యార్డులో పారవేస్తున్న.. ఉల్లి..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ఆ మేరకు బడ్జెట్ కూడా కేటాయించింది. అయినప్పటికీ కొందరు రైతులకు ఆ మద్దతు ధర కూడా అందడం లేదు. సరే ప్రభుత్వం ఇస్తున్న డబ్బుతో కొంటున్న ఉల్లిగడ్డలు ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారా అంటే అలా తరలించడంలో కూడా మార్కెట్ యార్డ్ విఫలమైంది. దీంతో ప్రభుత్వం అందించే రూ.1200 ధరతో కొనే ఉల్లిగడ్డలను డంప్ యార్డులో పారబోస్తున్నారు. దీంతో ప్రభుత్వ ధనం వృధా అవుతుంది. మార్కెట్ కి వచ్చిన పంటను కోనడంతో పాటు అమ్మడంలో కూడా మార్కెట్ అధికారులు కీలకపాత్ర వహించాలి. కానీ ఇక్కడ ఏజెంట్లు, అధికారులు విఫలం అవ్వడంతో ప్రభుత్వ ధనంతో కొంటున్న ఉల్లిగడ్డలు మార్కెట్ యార్డులో నిలిచిపోవడం.. తర్వాత కుళ్ళిపోవడం.. ఆపై డంపింగ్ యార్డుకు చేరడం జరుగుతుంది. ప్రభుత్వ ధనంతో కొంటున్న ఉల్లిగడ్డలను అప్పటికప్పుడు ఈ ప్రాంతాల్లో అవసరం ఉందో అక్కడికి సరఫరా చేస్తే వృధా కావడం ఉండదు. కానీ ఇక్కడ జరిగే సమయా భావంతో ఈ యార్డులోనే ఉల్లిగడ్డ పాడైపోయే దశకు చేరుతుంది. కర్నూలు మార్కెట్ యార్డ్ కు ప్రతిరోజు వేల క్వింటాళ్లలో ఉల్లి గడ్డలు వస్తున్నాయి. సాయంత్రం నాలుగు గంటల నుంచి రైతులు ఉల్లి పంటను మార్కెట్టుకు తీసుకురావడం ప్రారంభిస్తారు. అయితే సాయంత్రం 4 గంటల నుండి రోడ్డుపై నిలిచిన ఉల్లిగడ్డల వాహనాలను రాత్రి పది గంటల తర్వాత మాత్రమే మార్కెట్ యార్డ్ లోకి అనుమతిస్తున్నారు. అందుకు కారణం మార్కెట్ యార్డ్ లో అప్పటికే ఉన్న ఉల్లిగడ్డలను ఇతర ప్రాంతాలకు తరలించడంలో జరుగుతున్న జాప్యం. అర్ధరాత్రి తర్వాత మార్కెట్ యార్డ్ లో ఉన్న ఉల్లిగడ్డలను ఇతర ప్రాంతాలకు తరలిస్తారు. అప్పుడు రోడ్లపై భారీగా నిలిచిన వాహనాలను మార్కెట్ యార్డులోకి అనుమతిస్తారు. అయినప్పటికీ రోడ్డుపై నిలిచిన అన్ని వాహనాలు మార్కెట్ యార్డ్ లోకి వచ్చేందుకు లోపల స్థలం సరిపోదు. దీంతో కొన్ని వాహనాలు బయట నిలిచిపోతాయి. అలా బయట నిలిచిపోయిన వాహనాల్లోని పంటను రైతులు కర్నూలు నగర శివారులో పారవేసి వెళ్తున్నారు. లారీ లోడ్లు నగర శివాలలో పారవేయడంతో సమీప గ్రామాల వారు ఆ ఉల్లిగడ్డలను తీసుకెళ్తున్నారు. ఇక మార్కెట్ యార్డులోకి వచ్చిన ఉల్లిగడ్డలను గ్రేడింగ్ మేరకు ఏజెంట్లు ధర నిర్ణయించి తీసుకుంటున్నారు. అయితే ఏజెంట్ 1200 రూపాయల ధర కన్నా తక్కువ ఇస్తే.. ఆ మిగిలిన మొత్తాన్ని ప్రభుత్వం రైతుకు అందిస్తుంది. కమిషన్ ఏజెంట్లు సైతం కొనకుండా మిగులుతున్న పంటను మార్కెట్ యార్డ్ అధికారులు కొంటున్నారు. అలా కొన్న పంటను ఇతర ప్రాంతాలకు తరలిస్తే.. లేదా వెంటనే వేలం ద్వారా అక్కడే అమ్మి వేస్తే బాగుంటుంది. కానీ యార్డ్ అధికారులు ఆ పనులు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. దీంతో ప్రభుత్వ ధనంతో కొంటున్న ఉల్లిగడ్డలు మార్కెట్ యార్డులోని కుళ్లిపోయే పరిస్థితి వస్తుంది. ఇక్కడ ఇంకో ప్రధాన విషయం ఏంటంటే యార్డ్ అధికారులు కొన్న ఉల్లి పంటను ఎప్పటికప్పుడు వేలం ద్వారా లేదా ఇతర మార్గాల ద్వారా మార్కెట్ యార్డ్ నుంచి తరలిస్తే బయట రోడ్లపై ఆగుతున్న వాహనాలను వెంటనే లోపలికి అనుమతించవచ్చు. అలాంటి పని చేయకపోవడంతో మార్కెట్ యార్డ్ లో ఉల్లిగడ్డల నిల్వలు పెరిగిపోతున్నాయి. అలా మిగిలిన పంటను క్లీన్ చేసేందుకు మధ్య మధ్యలో మార్కెట్ యార్డుకు సెలవులు ఇస్తున్నారు. సెలవు రోజుల్లో రైతులు పొలాల్లోనే పంటను పెట్టుకుంటున్నారు. ఈ జాప్యం వలన కూడా ఉల్లిగడ్డ పాడయ్యే అవకాశం ఉంది. ఈ పరిస్థితులలో మార్కెట్ యార్డ్ అధికారులు ప్రభుత్వ ధనంతో కొంటున్న ఉల్లిగడ్డలలో అధిక భాగం అక్కడే కుళ్ళిపోతుండడంతో... ప్రతిరోజు 10 నుంచి 15 టిప్పర్ల మేర డంప్ యార్డు కు తరలిస్తున్నారు. ఇక ఇక్కడ ఉన్న పంటకు సరైన రక్షణ కల్పించకపోవడంతో స్థానికులు మోటార్ బైక్ లపై ఆటోలలో ఇతర చిన్న చిన్న వాహనాల్లో వచ్చి బస్తాలు బస్తాలు ఉల్లిగడ్డలు తీసుకెళ్తున్నారు. ఆ విధంగా మంగళవారం భారీ స్థాయిలో జరిగింది. పోలీసులు రంగ ప్రవేశం చేసి కొందరి వాహనాలను లాక్కున్నారు. కొందరిని బలవంతంగా మార్కెట్ యార్డ్ నుంచి బయటకు తరిమివేశారు. మొత్తం మీద ఉల్లిగడ్డల పంట మార్కెటింగ్ లో కర్నూలు మార్కెట్ యార్డ్ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని స్థానికులు బహిరంగంగా విమర్శిస్తున్నారు.

## ఎస్సి బాలుర వసతి గృహాన్ని పరిశీలించిన అధికారులు.

**: విద్యార్థి సంఘాల వినతులు స్పందించిన అధికారులు..**



**హొళగుంద, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త :** స్థానిక మండల కేంద్రలోని బాలుర లీది వసతి గృహాన్ని పునఃప్రారంభం చేయాలని విద్యార్థి సంఘాలు ప్రజా సంఘాలు సబ్ కలెక్టర్ మోర్య భరద్వాజ్ కు పిర్యాదు చేయగా స్పందించిన అధికారులు వసతిగృహాన్ని పరిశీలించడానికి సహాయ సాంఘిక సంక్షేమ అధికారి వెంకటరముడు, డిప్యూటీ తహశీల్దార్ ముకుందరావు, విఆరో మల్లేష్ ,సంక్షేమ అధికారులు నాగముద్దయ్య, సిద్ధప్ప లు మాజీ ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులు నాగరాజు పర్యవేక్షించారు.పరిశీలించిన అధికారులు వసతి గృహం అన్ని విధాలుగా అనుకూలంగా ఉంది అని కొన్ని చిన్న చిన్న మరమ్మతులు ఉన్నాయని అన్నారు. అన్ని విషయాలను పై అధికారులకు నివేదికను పంపుతాం అన్నారు. విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలోనే ప్రారంభం అయ్యేలా చూడాలని కోరారు.వారు స్పందించి అన్ని విషయాలు పై అధికారులకు తెలియజేసి త్వరగా ప్రారంభించేలా చేస్తాం అని అన్నారు. స్పందించిన అధికారులకు భారత విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ నాయకులు,సి.ఐ.టి.యు నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు.

## ఆడబిడ్డను రక్షించుకుందాం.. భూమిని సంరక్షించుకుందాం..!

**– ప్రిన్సిపాల్ మురళిమోహన్**



**ఆదోనిలీగల్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త;** ఆడబిడ్డను రక్షించుకుందాం.. భూమిని సంరక్షించు కుందామని ప్రిన్సిపాల్ మురళిమోహన్, మాస్టర్ ట్రైనర్ డా.సంధ్యారాణి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ప్రిన్సిపాల్ మురళిమోహన్ అధ్యక్షతన నారికి రక్ష దేశ్ కి సురక్ష కార్యక్రమంలో భాగంగా ఆడబిడ్డను రక్షించుకుందాం... భూమిని సంరక్షించుకుందాం అనే నినాదంతో సురక్షితమైన ఆరోగ్యకరమైన ఆర్గానిక్ శానిటరీ ప్యాడ్స్ వాడకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్‌డబ్ల్యూఎఫ్ సంస్థ, మాస్టర్ ట్రైనర్ డా.సంధ్యారాణి పాల్గొని మాట్లాడారు. ప్రతిరోజూ ప్లాస్టిక్, సింథటిక్ ప్యాడ్స్ వాడటం వల్ల 9999 టన్నుల వ్యర్థం బయటకు వెళ్తుందన్నారు. దీంతో భూమిలో కలిసి పోవు కాబట్టి మన పర్యావరణం, నీరు, మన చుట్టూ ఉన్న జీవరాశులు ఎంతో ప్రభావితం అవుతాయన్నారు. మార్కెట్‌లో దొరికే ప్లాస్టిక్, సింథటిక్ ప్యాడ్



వాడడం వల్ల క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్, హార్మోనల్ ఇబ్యాలెన్స్, మూడ్ స్వింగ్స్, కడుపు నొప్పి, కీళ్ల నొప్పులు, పీసీఓడీ వంటి జబ్బులు వస్తాయన్నారు. ఆర్గానిక్ శానిటరీ ప్యాడ్స వాడాలని సూచించారు. దేశలంఓ 85 శాతం మంది మహిళలు ప్లాస్టిక్ మరియు సింథటిక్‌ప్యాడ్స్ వాడుతున్నారన్నారు. ఇప్పటికైనా వాడి వాడకంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ ఆర్గానిక్ ప్యాడ్స్ ప్రతి పేదింటి ఆడబిడ్డకు అందుబాటు ధరలో అందిస్తుందన్నారు. అధ్యాపకులు సంతోషి, ఎన్ఎస్ఎస్ అధికారులు జొనాథన్ విక్లీఫ్, ఉమాదేవి, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## స్త్రీ నిధి రుణాల రికవరీలో అవకతవకలు

**దేవనకొండ, సెప్టెంబరు 16, ప్రభాతవార్త ;**



మండలంలోని పి.కోటకొండ గ్రామంలో స్త్రీ నిధి రుణాల రికవరీలో వీఏఓ వలీ అక్రమాలు వెలుగు అధికారుల విచారణలో బయటపడ్డాయి. మంగళవారం జిల్లా వెలుగు ప్రాజెక్టు అధికారుల ఆదేశాల మేరకు స్త్రీ నిధి మేనేజర్ షఫిక్, లీగల్ కో ఆర్డినేటర్ ముర్తుజా, మండల సీసీలు సోమన్న, ముద్దరంగడు, కన్రెన్న మస్తాన్, మల్లేష్‌లు ఆ గ్రామానికి వెళ్లి పొదుపు సంఘాలతో విచారించారు. ఆ గ్రామ ఆంజనేయస్వామి దేవాలయ ఆవరణలో ఝాన్సీలక్ష్మి, లలిత, జయంతి, కౌసల్య పొదుపు మహిళ గ్రూపుల లీడర్ల, సభ్యులను విచారించారు. వీఏఓ వలి పొదుపు సంఘాల రికార్డులు, సమావేశాలు, తీర్మానాలు సక్రమంగా రాయడంలేదని, సభ్యులు వారి దృష్టికి తీసుకొచ్చారు. స్త్రీ నిధి రుణణల రికవరీ డబ్బులు సుమారు రూ.3 లక్షలకు పైగా స్వాహా చేసినట్లు విచారణలో తేలిందని అధికారులు తెలిపారు. 8 పొదుపు సంఘాల సభ్యులకు గానను 4 పొదుపు సంఘాల లీడర్లు, సభ్యులు మాత్రమే విచారణకు హాజరయ్యారని, ఇంకా 4 పొదుపు సంఘాల సభ్యులతో విచారణ చేయాల్సి ఉందన్నారు. ఈ విచారణ కార్యక్రమంలో పొదుపు సంఘాల లీడర్లు, సభ్యులు పాల్గొన్నారు.

## టీడీపీ కార్యకర్తకు మాతృ వియోగం

**– బాధితా కుటుంబాన్ని పరామర్శించిన మాధవరం మాజీ సర్పంచ్**

**మంత్రాలయం, సెప్టెంబరు16, ప్రభాతవార్త;**



మంత్రాలయం మండలంలోని మాధవరం గ్రామానికి చెందిన మాధవరం రామిరెడ్డి అభిమాని ఉలువ భీమన్న తల్లి ఉలువ నరసమ్మ అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాధవరం మాజీ సర్పంచ్ ఎస్.రఘునాథ్‌రెడ్డి బాధితా కుటుంబాన్ని పరామర్శించారు. నరసమ్మ మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బాధితా కుటుంబానికి పార్టీ, మన రామిరెడ్డి గారి కుటుంబం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ప్రభుత్వం నుంచి కూడా సాయం అందిస్తామన్నారు. నివాళులు అర్పించిన వారిలో వైన్‌షాపు విజయ్, భీమారెడ్డి, నాగరాజు, రాఘప్ప, రాకేష్‌రెడ్డి యూత్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## కూటమి ఆధ్వర్యంలో మండల అభివృద్ధి..

**పాణ్యం సెప్టెంబర్ 16 ప్రభాతవార్త :**

కూటమి ప్రభుత్వం లో మండల అభివృద్ధి పరిగెడుతుందని ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి అన్నారు మంగళవారం స్థానిక ఎంపీడీవో ఆవరణంలో సర్వసభ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడినా 15 నెలల కాలంలోనే ఎన్నో అభివృద్ధి పనులు చేయడం జరిగింది ముఖ్యంగా మండలానికి మూడు కోట్ల నిధులతో గోరుకలు రోడ్డు కొనిదేడుబ్రిడ్జి గగ్గుటూరు బ్రిడ్జి ఏటిపాయ చెక్ డ్యాము నిర్మించడం జరిగింది. నిధులు సరిపోకపోతే ఇంకా మూడు కోట్లు నిధులు మంజూరు చేయిస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నరేంద్ర కుమార్ రెడ్డి ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ ఎంఈఓ కోటయ్య ఏపిఎం ప్రసాద్ ఏపీఓ శేషన్న ఈవో జయప్రకాష్ రెడ్డి ఎంపీపీ ఎంపీటీసీలు వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఉన్నత విలువలతో విద్యను అందించండి

**– శ్రీలక్ష్మీ ఇంగ్లిష్ మీడియం స్కూల్ పిలుపు**

**దేవనకొండ, సెప్టెంబరు 16, ప్రభాతవార్త ;**



మండలంలోని తెర్నేకల్ గ్రామంలో మెగా డీఎస్సీ–2025లో టీచర్లుగా ఎంపికైన అభ్యర్థులను శ్రీ లక్ష్మీ ఇంగ్లిష్ మీడియం స్కూల్ యాజమాన్యం వారు మంగళవారం అభినందించారు. ఈ సమావేశానికి అధ్యక్షులుగా పాఠశాల కర్సాండెంట్ జాయ్ భాస్కర్ వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ అరుణ్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే కర్నూలు జిల్లా దేవనకొండ మండలం తెర్నేకల్ గ్రామంలో ఏకంగా 21 మంది ఉపాధ్యాయులు, 6 మంది పోలీస్ ఉద్యోగాలకు ఎంపికై గ్రామాన్ని అందరి నోట్లో చర్చించేలా పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చిన అభ్యర్థులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఎన్నో వ్యయ ప్రయాసాలు, కష్టాలు, రాత్రింబవలు చదివి, ఇటు తల్లిదండ్రులకు, అటు చదివిన పాఠశాల గ్రామానికి మంచిపేరు తెచ్చి, జిల్లా సెలక్షన్ కమిటీ ద్వారా ఎంపిక కాబడిన ఉపాధ్యాయ వృత్తిలో అడుగుపెడుతున్న ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి తమవంతు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాల మీద, బడుగు, బలహీనవర్గాల పిల్లలే చేరుతారన్నారు. వారి పట్ల నిబద్ధతతో పని చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిదన్నారు. కార్యక్రమంలో దేవనకొండ ఎంఈఓ తిమ్మారెడ్డి, విజయనిర్మల, దేవనకొండ ఎఫ్ఆర్ స్కూల్ కరస్పాండెంట్ రఘునాథ్, ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులు, వారి తల్లిదండ్రులు, ఇంగ్లిష్ మీడియం స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు. డీఎస్సీలో ఎంపికైన అభ్యర్థులకు శాలువా, పూలమాలలు వేసి అభినందించారు.

## జీడీపీ మునక భూముల్లో అధికారులు సర్వేలు



**గోనెగండ్ల, సెప్టెంబరు 16 ప్రభాతవార్త ;** గాజులదిన్నె ప్రాజెక్టు ఎగువ ప్రాంతంలో ఉన్న ఆయకట్టు భూములలో నీరు చేరి సాగు చేసిన పంటలు దెబ్బ తినడంతో మంగళవారం జీడీపీ ఇరిగేషన్ అదికారులు, రెవెన్యూ అదికారులు సర్వేలు చేపట్టారు. గత సోమ వారం ప్రాజెక్టు ఎగువ ప్రాంతల గ్రామాలైన ఐరన్ బండ, ఎన్నెకండ్ల, నెరుడుప్పల, గోనెగండ్ల, గంజ హళ్లి, గ్రామాలకు చెందిన 20 మంది రైతులు మా ఆయకట్టు భూములు గాజులదిన్నె ప్రాజెక్టు ఎగువ ప్రాంతంలోని వరద నీటిలో మునిగిపోయాయని అందుకు గాను సర్వేలు జరిపి పంట నష్టపరిహారం ఇవ్వాలని కలెక్టర్‌ను కోరారు. స్పందించిన జిల్లా అధి కారు లు సర్వేలు జరిపి నివేధిక ఇవ్వాలని జీడీపీ అధికారులను,రెవెన్యూ సిబ్బందిని ఆదేశం చారు. దీంతో మంగళవారం జీడీపీ ఏఈ మహమ్మద్ ఆలీ,సర్వేయర్ రవేలమ్మ, సిబ్బంది జీడీపీ ఎగువ భూములలో సర్వేలు చేపట్టారు.జీడీపీఎగువ ప్రాంతంలోని నీటి మునిగిన భూములు ప్రాజెక్టుకు చెందిన వారు లేక రైతులకు చెందిన వార అని సర్వేలు చేపట్టారు. సర్వే అనంతరం నివేధిక తయారు చేసి ఉన్నతాధికారులు పంపుతామని సర్వే సిబ్బంది తెలిపారు. ఆయకట్టు రైతులు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రాజెక్టు నీటిని 376.60 మీటర్లుకు నిలిపినందుకు ఎగువ ప్రాంతంలో 100 ఎకరాలు రైతులకు చెందిన ఆయకుట్టు మునిగిపోయిందని రైతులు ఆరోపించారు. ఇప్పటికైన అదికారులు పంట నష్టం చెల్లించాలని కోరారు.

## ఐరన్‌బండ గ్రామంలో ఇరువర్గాల ఇండ్లలో పోలీసులు సోదాలు

**– ఆరోపణలు ఎదుర్కొంటున్న 30 మంది గృహాలలో సోదాలు – గ్రామంలో అనుమతి పత్రాలు లేని 10 ద్విచక్రవాహనాలు స్వాధీనం – 100 ఫోన్‌తో ఉలికి పడ్డ పోలీసులు**



**గోనెగండ్ల, సెప్టెంబరు 16, ప్రభాతవార్త :** ఐరన్‌బండ గ్రామాంలో గత వారం రోజుల క్రితం ఇరువర్గాల మధ్య దాడులు ప్రతి దాడులు జరిగాయి.దీంతో గ్రామానికి చెందిన గుర్తు చెప్పని వ్యక్తి 100కు ఫోన్ చేసి ఐరన్‌బండ గ్రామంలో హత్యలు చేసుకునేందుకు ఇరువర్గాల వారు మారణాయుదాలతో సిద్ధంగా ఉన్నారు అని చెప్పడంతో గోనెగండ్ల పోలీసులు అల్టక్ అయ్యారు. మంగళవారం ఉదయం గోనెగండ్ల సీఐ విజయభాస్కర్ ఆధ్వర్యంలో ముగ్గురు సీఐలు,ఐదిమంది ఎస్ఐలు,ఒక పీఎస్ఐ,51 మంది పోలీస్ కానిస్టేబుల్స్ ఐరన్‌బండ గ్రామానికి వెళ్లారు.ఇరువర్గాలలోని అనుమానిత వ్యక్తుల ఇండ్లలో పోలీసులు సోదాలు చేశారు.మారణాయుదాలు ఉన్నాయ లేదా అని వారి ఇండ్లలో పోలీసులు జల్లడపట్టారు.అయితే గ్రామానికి చెందిన పది మంది వ్యక్తుల దగ్గర ఎలాంటి అనుమతి పత్రాలు,నెంబరు ప్లేట్స్ లేని 10 ద్విచక్రవాహనాలను గుర్తించి వాటిని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సీఐ గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ గ్రామస్థులు గోడవలకు దూరంగా ఉండాలని ఒకరిని నమ్మి మరోకరు గొడవలకు పోరాదని కోరారు.గ్రామంలో ఎలాంటి గొడవలకు పోకుండా ఉంటారో వారికి పోలీసులు ఎల్లవేల సహాకారం అందిస్తామన్నారు.చదువుకునే పిల్లలు ఉన్నకుటుంబాల వారు గొడవలకు దూరంగా ఉండాలని కోరారు. అలాగే పలు సూచనలు చేశారు.గ్రామం బాగుండాలని కోరుకుంట పోలీసులకు సహకరించాల న్నారు. ఎవరి దగ్గర ఆయిన మారణాయుదాలు ఉన్నట్లు అయితే పోలీసులకు అప్పగిం చాలని కోరారు. ఇరువార్గాల వారికి పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు.

## చెరువులను, కుంటలను పరిశీలించిన తహసీల్దార్

**మద్దికెర, సెప్టెంబరు16, ప్రభాతవార్త;**



మండలంలో ఉన్న యజ్ఞం చెరువు వద్ద బయటకు వెళ్తున్న నీరు అలాగే మద్దమ్మకుంటలో నిల్వ ఉన్న నీటి పరిస్థితిని మంగళవారం తహసీల్దార్ గుండాలనాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వారంలో కురిసిన అతి భారీ వర్షాల వల్ల మండలంలో రోడ్లు, చెరువులు, కుంటలను పరిశీలించడం జరిగిందన్నారు. ఎప్పటికప్పడు ఉన్నతస్థాయి అధికారులకు మంలంలో ఉన్న పరిస్థితులను తెలియజేయడం జరుగుతుందన్నారు. వీఆర్వో రంగస్వామి, ఎంపీపీ భర్త వైసీపీ నాయకుడు డీఎస్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## అనుమానస్పద స్థితిలో వృద్ధురాలు మృతి



**ఉయ్యాలవాడ, సెప్టెంబర్ 16, ప్రభాతవార్తః** మండల పరిధిలోని ఉయ్యాలవాడ గ్రామంలో మంగళవారం రామక్కగారి వెంకటసుబ్బారెడ్డి తల్లి రామక్క గారి సుశీలమ్మ (65) అనుమానస్పద స్థితిలో మరణించినట్లు ఉయ్యాలవాడ మండల ఎస్ఐ రామిరెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ రామక్కగారి సుశీలమ్మ గత రెండురోజుల నుండి ఇంట్లో నుంచి బయటకు రాకుండా ఉండడంతో ఇంట్లో నుంచి ఏదో దుర్వాసన వస్తుండడంతో పోలీసు వారికి ఇంటిపక్కనున్న వారు సమాచారం ఇవ్వడంతో ఆమె ఇంటికి వెళ్లి చూడగా ఆమె మరణించినట్లు ఎస్ఐ రామిరెడ్డి తెలిపారు. రామక్కగారి భర్త చిన్న సుబ్బారెడ్డి గతంలోనే మరణించారు. ఆమె చాలరోజుల నుంచి అనారోగ్యంతో బాధపడేదని ఆ బాధను భరించలేక ఆమె చనిపోయిందని ఆమె కుమారుడు వెంకటసుబ్బారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదుచేసినట్లు ఎస్ఐ రామిరెడ్డి తెలిపారు.

## వైభవంగా శ్రీకృష్ణజయంతి ఉట్ల పండుగ వేడుకలు



**ఆళ్లగడ్డ, సెప్టెంబర్ 16, ప్రభాతవార్తః** ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో శ్రీకృష్ణ జయంతి ఉట్ల పండుగ వేడుకలు వైభవంగా నిర్వహించారు. మంగళవారం సాయంత్రం శ్రీ ప్రహ్లాదవరద స్వామి వారిని శ్రీదేవి భూదేవి అమ్మవార్లను నవనీత కృష్ణస్వామి వారిని తిరుమాడ వీధుల్లో ఊరేగించారు. అనంతరం ఆలయంలో ఉట్టి కొట్టడమును వేడుకగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## రైతు ఆత్మహత్యపై విచారణ

**వెల్దుర్తి, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త :**

ఆర్థిక ఇబ్బందులు,అప్పుల భారంతో మండలంలోని కొసనాపల్లి గ్రామానికి చెందిన కురువ రామచంద్రుడు అనే రైతు ఈనెల14న పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషయంపై మంగళవారం పత్తికొండ ఏడిఏ మోహన్ విజయ్‌కుమార్, మండల తహశీల్దార్ చంద్ర శేఖర్‌వర్మ, మండల వ్యవసాయాధికారి అక్బర్‌బాష,ఆర్ఐ మంజుల, హెచ్ఇఓ ఉదయ్‌లు విచారణ చేశారు. రైతు కుటుంబాన్ని వారు పరామర్శించి ఆర్థికసహాయం మంజూరుకై నివేదికను ప్రభుత్వానికి పంపామన్నారు. వారు మాట్లాడుతూ క్షణికావేశంలో రైతులు ఆత్మహత్యలకు పాల్పడవద్దని కోరారు.

## అక్రమణ గురైన వక్ఫ్‌భూమిపై విచారణ



**బనగానపల్లె, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త :** బనగానపల్లె పట్టణం పెండెకంటి నగర్ సమీపంలో ఎస్ఆర్‌బిసి కాల్వ కింద ఉన్నటువంటి సర్వేనం.132/2, 143/3, 132/2బిలో ఉన్న 75 సెంట్ల భూమి అక్రమణకు గురైందని ఒక పత్రికలో వచ్చిన కథనంపై మంగళవారం తహశీల్దార్ బత్తుల నారాయణరెడ్డి, వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్ మున్నా మంగళవారం విచారణ చేపట్టారు. తహశీల్దార్ నారాయణరెడ్డి మాట్లాడుతూ ఒక పత్రికలోవచ్చిన భూ వివాదంపై విచారణ చేపట్టామని ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామని తెలిపారు. వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్ మున్నా మాట్లాడుతూ గతంలో ఒక వక్ఫ్‌బోర్డుకు సంబంధించిన భూమి అక్రమణకు గురైన విషయం వాస్తవమేనని ఈవిషయంపై రాష్ట్ర రోడ్లు, భవనాశాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి సూచన మేరకు ఆ క్రమణదారులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని తెలిపారు.

## తమ సమస్యలను పరిష్కరించాలని సచివాలయ ఉద్యోగుల వినతి



**మహానంది, సెప్టెంబర్ 16, ప్రభాతవార్తః** మహానంది మండల గ్రామ సచివాలయ ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. మహానంది మండల కేంద్రం తిమ్మాపురంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఏవో శ్రీనివాస్‌రెడ్డిని కలిసి డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. వివిధ గ్రామాల సచివాలయాల ఉద్యోగులు మాట్లాడుతూ వాలంటీర్ల బాధ్యత నుంచి తమను తొలగించాలన్నారు. ప్రతిరోజు 14 రకాల అదనపు బాధ్యతలు నిర్వహించాల్సి వస్తోందని వీటి వల్ల పనిభారం పెరిగి ఇబ్బందులు పడుతున్నామని ఉద్యోగులు అవేదన వ్యక్తం చేశారు. అర్హత గల ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని వారు కోరారు.

## అగ్రిగోల్డ్ భూముల సర్వేకు వెళ్లిన అధికారులను అడ్డుకున్న రైతులు



**క్రిష్ణగిరి, సెప్టెంబర్16, ప్రభాతవార్త :** అగ్రిగోల్డ్ కంపెనీ క్రిష్ణగిరి మండలంలోని క్రిష్ణగిరి, రామకృష్ణాపురం, తొగర్చేడు గ్రామాల్లో సుమారు 445 ఎకరాలు 2011 సంవత్సరంలో కొనుగోలు చేసింది.ప్రభుత్వం వీటిపై విచారణకు అధికారులతో కమిటీని వేసింది.ఈ కమిటీ బృందం భూములను విచారణ నిమిత్తం మంగళవారం రోజు తొగరెచ్చేడు గ్రామానికి సర్వేకు ఎళ్లారు .గ్రామంలో 16 ఎకరాల పొలంలో సర్వే చేపట్టకుండా 10 మంది రైతులు అధికారులను అడ్డుకున్నారు.మా తాత ల కాలం నుంచి మా భూములు సాగుచేసుకుంటూ ఉన్నామన్నారు.మేము పొలాలను ఎ వరికి విక్రయించలేదని వారు అదికారుల ఎదుట గోడు వెళ్లబోసుకున్నారు.వారు వారి రిజి స్ట్రేషన్ పత్రాలను వారికిచూపించారు. 444-3, 446-ఏ, 444-2, 442-బి సర్వే నెంబర్ల లో 16 ఎకరాల భూమి ఉందని రైతులు విన్నవించారు.కొందరు అక్రమార్కులు ఫేక్ డ్యా ంకుమెంట్లు సృష్టించి ఇలా చేశారని గ్రామానికి చెందిన జి.కొండయ్య,మంగలి గిడ్డయ్య, మద్దిలేటి,నాగేశ్వరమ్మ,లక్ష్మిదేవి,గొల్లపెద్దఎల్లయ్య తదితరులు అధికారులకు విన్నవించుకున్నారు.మీరు మాకు న్యాయం చేయకపోతే తమకు ఆత్మహత్యలే శరణ్యమని అధికారుల ఎదుట వాపోయారు. ఈ విషయంపై సి.ఐ గిరిబాబు,యస్.ఐ రంగయ్యలు రైతులను పి లిచి మాట్లాడారు. సర్వే అనంతరం మీ రికార్డులను పరిశీలించి సర్వే నివే దిక ఉన్నాతాదికారులకు అందజేసి మీకు న్యాయం చేస్తామని రైతులకు తెపారు. సర్వేకు సహకరించాలని రైతులను కోరారు.ఈ సర్వేలో సర్వేయర్ మాదన్న వి.ఆర్.ఓ వెంకటేశ్వర్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## భగవద్గీతపై దేశవ్యాప్త ప్రచారం

**– 7వ సారి పాదయాత్ర**



**ఆళ్లగడ్డ, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త :** సనాతన ధర్మం వేదికగా ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు ఇస్కాన్ చేపట్టిన పాదయాత్ర సోమవారం ఆళ్లగడ్డ మండలంలోని అహోబిలం పుణ్యక్షేత్రం చేరుకుంది. సనాతన ధర్మం కోసం ఎద్దుల బండితో చేపట్టిన పాదయాత్ర ఇప్పటికే 6 సార్లు పూర్తిచేసుకుంది. ప్రస్తుతం 7వ సారి దేశవ్యాప్తంగా కొనసాగుతుంది. ఇస్కాన్ ప్రతినిధి చంద్రకేశవ దాస్ మాట్లాడుతూ సనాతన ధర్మం ఎంతో గొప్పదని ఆ ధరా ్మన్ని కాపాడేందుకు ప్రజల్లో చైతన్యం తెస్తు తాము పాదయాత్రకు శ్రీకారం చుట్టామన్నారు. కేదార్‌నాథ్, బద్రినాథ్, ద్వారక, పూరి, శ్రీకుర్మం క్షేత్రాలను తిరిగామన్నారు. అక్కడి నుండి మంగళగిరి, గుంటూరు, మార్కాపురం, గిద్దలూరు మీదుగా నంద్యాల, రుద్రవరం, అహోబిల పుణ్యక్షేత్రానికి చేరుకున్నామన్నారు. పుణ్యక్షేత్రాలను సందర్శిస్తు ప్రతిగ్రామంలో ప్రజలతో మమేకమై హిందూ సంస్కృతిని తెలియజేస్తున్నామన్నారు. అహోబిలం తరువాత తిరుపతి, రామేశ్వరం వరకు పాదయాత్ర సాగుతుందని తెలిపారు. ప్రతిరోజు ఎద్దులబండితో పాటు పది కిలోమీటర్ల యాత్ర కొనసాగుతుంద న్నారు. ఇస్కాన్ ప్రతినిధులు మహారాష్ట్రకు చెందిన ఆచార్యదాస్, మోహన్‌గోపాల్, భద్రబలరామ దాస్ ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అమల్లవిమైదాస్ తదితరులు సనాతన ధర్మంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. అహోబిలం లోని వైకుంఠం ఆలయంలో ఇస్కాన్ బృందం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## హౌసింగ్ నిర్మాణాలను వేగవంతం చేయండి-పిడి

**చాగలమర్రి, సెప్టెంబరు 16, ప్రభాతవార్త :**



చాగలమర్రి పట్టణంతో పాటు మండలంలో ఉన్న గృహనిర్మాణాలను వేగవంతం చేయాలని పిడి శ్రీహరిగోపాల్, డి.విజయబాబులు కోరారు. మంగళవారం స్థానిక కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాల సమీపంలో ఉన్న లేఔట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా హౌసింగ్ లబ్దిదారులకు రూఫ్ లెవెల్ నుంచి రూఫ్ కాస్టింగ్‌కు, రూఫ్ కాస్టింగ్ నుంచి ఇంటి నిర్మాణం పూర్తిచేయ వలసిందిగా తెలియజేశారు. అదనపు మొత్తం ఖాతాలో జమ అయిన లబ్దిదారులందరు ఇంటి నిర్మాణాలు పూర్తిచేయాలని కోరారు. టయిలెట్‌నిర్మాణాలను వెంటనే పూర్తి చేసుకుంటే వాటి బిల్లులు ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. అలాగే ఎంపిడిఓ కార్యాలయ భవనంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో, గృహనిర్మాణ సిబ్బందితో సమావేశం నిర్వహించి సూచనలు అందించారు. డిసెంబరు నెలాఖరుకు లబ్దిదారులందరు ఇళ్లనిర్మాణం పూర్తి చేసుకుంటే ప్రభుత్వం వారు లబ్దదారుల ఖాతాల్లో నగదు జమ చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గృహనిర్మాణశాఖ ఎఇ నవీన్, వర్క్ఇన్‌స్పెక్టర్లు ఓబులేసు, సుబ్బరామయ్య, సలీం, పాల్గొన్నారు.

# పి పి పి విధానాన్ని.. రద్దు చేయాలి



**ఆదోని రూరల్ సెప్టెంబర్ 16 ప్రభాతవార్త :** పి పి పి విధానాన్ని రద్దు చేయాలని ఆదోని మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి అన్నారు మంగళవారం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి పార్టీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు దాదాపు 500 మందితో మెడికల్ కాలేజ్ ను సందర్శించి పీపీ పి విధానాన్ని రద్దు చేయాలని మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎస్ వి మోహన్ రెడ్డి ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో పేదలకు వైద్యం నిరుద్యోగుల కు డాక్టర్ చదివిన వాళ్లకు ఉద్యోగాలు లేకుండా పి పి పి విధానాన్ని తీసుకొచ్చిన టువంటి చంద్రబాబు ఒకసారి ఆలోచన చేసుకోవాలి పార్టీలకతీతంగా అన్ని పార్టీలు కూడా పేదలను చూడాలి ఉమ్మడి రాష్ట్రంలో రాజశేఖర్ రెడ్డి నాలుగు మెడికల్ కాలేజీలు కంప్లీట్ చేశారు జగన్మోహన్ రెడ్డి ఐదు మెడికల్ కాలేజీలు కంప్లీట్ చేశారు ఇంకా 12 కాలేజీలో కన్స్ట్రక్షన్ జరుగుతా ఉన్నాయి అందులో ఎలక్షన్ కోడ్ వచ్చింది అవి కంప్లీట్ కాలేకపోయాయి మల్ల మంగళ వారం కూటమి ప్రభుత్వం విధానం ఏమిటి దోచుకో వడం దాచుకోవడమే తప్ప పేదలకు మీరు చేసిన మేలు ఏంటి అని మేము అడుగుతా ఉన్నాం జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో అన్ని పథకాలు ఇస్తూ 3 లక్షల కోట్ల అప్పు చేయడం జరిగింది మరి దాదాపు రెండు సంవత్సరాలు కావస్తోంది చంద్రబాబు ప్రభుత్వం వచ్చి మరి ఇప్పటికే రెండు లక్షల కోట్లు దగ్గర అప్పులు చేయ డం జరిగింది చంద్రబాబు వస్తే జగన్ కన్నా ఎక్కువ పథకాలు ఇస్తాడేమో అని ప్రజలు అనుకోవడం జరిగింది చంద్రబాబు ఎప్పుడు కూడా ప్రభుత్వ విధానాలు గా అమలు చేయడు ఆయన ఎంతసేపు ఉన్న ప్రైవేట్ పరం చేస్తూ తన తన కార్యకర్తలకు తమ నాయకులకు మేలు చేసే విధంగా ప్రభుత్వ పథకాలన్నీ కూడా చేయడం జరుగుతా ఉంది ఏది ఏమైనా పిపిపి విధానాన్ని రద్దు చేసే వరకు వైయస్సార్సీపి పార్టీ ధర్నాలు ఆందోళనలు ఉద్యమాలు చేస్తుందని జిల్లా అధ్యక్షులు ఎస్ వి మోహన్‌రెడ్డి ఆదోని నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి ఎమ్మెల్సీ డాక్టర్ మధు సూదన్ లు అన్నారు ఇదే విధానాన్ని ఇలాగే అమలు చేస్తామంటే రేపు వైఎస్ఆర్సిపి పార్టీ అధికారం వచ్చిన వెంటనే ఆ పి పి పి విధానాన్ని కూడా రద్దుచేసి పేద లందరికి ఉద్యోగ అవకాశాలతో పాటు వైద్యం అన్ని అవకాశాలు కల్పించడం జరుగుతా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి ఆదోని పార్టీ పట్టణ అధ్యక్షుడు బి దేవా జిల్లా ఉపాధ్యక్షులు చంద్రకాంత్ రెడ్డి సన్నీ రాష్ట్ర యూత్ అధ్యక్షుడు ఉపాధ్యక్షుడు బుట్ట ప్రతుల్ జిల్లా యూత్ అధ్యక్షులు శివారెడ్డి ఆదోని మండల యూత్ అధ్యక్షుడు నల్లారెడ్డి ఆదోని టౌన్ యూత్ అధ్యక్షుడు ఆసిఫ్ ఎమ్మిగనూర్ జగన్మోహన్ రెడ్డి యూత్ అధ్యక్షుడు నజీర్ చైర్మన్ లోకేశ్వరి నర్సిలు ఎంపీటీసీలు సర్పంచులు కౌన్సిలర్లు నాగరాజు హనుమేష్ రేణుక శ్రీ లక్ష్మీ మంజుల సోమలింగ రాయుడు కడువురయ్యా కామాక్షి తిమ్మప్ప మటన్ మస్తాన్ అశోక్ చలపతి నాగరాజ్ నారీ మేదరగేరి ఎల్లారెడ్డి రామకృష్ణారెడ్డి శేషి రెడ్డి గంగాధర్ రామకృష్ణ వచ్చేరప్ప ఉచ్చిరప్ప తదితరులు పాల్గొన్నారు

# సంతకు వచ్చి..తనువు చాలించి..

- చూస్తుండగానే అనంతంలోకి అసువు..
- మెడికల్ షాప్ ముందే విలవిలలాడుతు రైతు మృతి..



**కోసిగి, సెప్టెంబరు 16, ప్రభాతవార్త :** ఏమయిందో ఏమో గానీ అందరూ చూస్తుండగానే మెడికల్ షాప్ ముందు విలవిలలాడుతూ రైతు మృతి చెందాడు.. కోసిగిలో వారపు సంతకు వచ్చిన రైతు వేమన్న(65) సరుకులు తీసుకుని నలతగా ఉండడంతో మెడిసిన్ తీసుకోవాలని స్నేహ మెడికల్ షాప్ వద్దకు వెళ్లాడు.. మెడిసిన్‌ను తీసుకున్నాడు.. అంతలోనే అనంతంలోకి అసువును బాసిన సంఘటన మంగళవారం కోసిగిలో చోటు చేసుకుంది..

కోసిగి మండలంలోని సజ్జలగుడ్డం గ్రామానికి చెందిన కురువ వేమన్న(65) అనే రైతు తనకున్న ఎకర పొలంతో పాటు మరో మూడు ఎకరాలను కౌలుకు తీసుకుని అందులో ఉల్లి వేయడంతో నష్టాల పాలయ్యాడు..అలాగే మరో కొంత అప్పు చేసి పత్తి వేసాడు.. అది కూడా చేతికి రాకపోవడంతో మనస్థాపానికి గురయ్యాడు.. కాగా మంగళవారం కోసిగిలో సంత కారణంగా కోసిగికి వచ్చాడు.. సంత చేసుకున్నాడు.. చివరిగా తనకు అవసరమైన మెడిసిన్ తీసుకునేందుకు స్నేహ మెడికల్ షాప్ వద్దకు వచ్చి మెడిసిన్ తీసుకున్న వెంటనే కిందపడి గిలగిలా కొట్టుకుని ప్రాణాలు వదిలాడు..మృతి చెందిన రైతు వేమన్నకు భార్య, ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నట్లు వ్యవసాయం కోసం గతంలో పదిలక్షల రూపాయలు అప్పుగా తీసుకుని సాగు చేస్తే పంటలు చేతికి రాకపోవడంతో రైతు వేమన్న మనస్థాపానికి గురైనట్లు తెలుస్తుంది.. అయితే ఈయన మృతికి వేరే కారణం ఉందని గ్రామస్తులు గుసగుసలాడుతున్నారు..సాగుకు సంబందించిన ఎరువుల ఏజెంట్లు, యజమానులు తమ కంపెనీ ఎరువులనే వాడే విధంగా మంగళవారం కోసిగి ప్రాంతంలో భోజనాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఈ భోజనం తిన్న తరువాతనే రైతు వేమన్నకి ఇలా జరిగిందని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు.. ఏది ఏమైన సంతకు వచ్చి తన సంతను ముగించుకున్న రైతు కుటుంబం రోడ్డు పాలైంది..

## బొలెరో..440 గ్రాముల గంజాయి ఎక్సైజ్ శాఖ పట్టివేత



**కర్నూల్ హాస్పిటల్ సెప్టెంబర్ 16 ప్రభాతవార్త :** ఈరోజు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ నేరముల నిమిత్తం దాడులు చేయగా రాబడిన సమాచారం మేరకు ఒక వాహనంలో గాంజా సరఫరా జరుగుతుంది అన్న సమాచారం మేరకు పంచలింగాల చెక్పోస్ట్ వద్ద తనిఖీ నిర్వహించగా అక్కడ ఒక బొలెరో వాహనంలో ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా ఉండగా వారిని నిలుపుదల చేసి వాహనాన్ని తనిఖీ చేయగా గాంజాయి ప్యాకెట్లు దొరికినవి సుమారు ఒక్కొక్కగా ప్యాకెట్ 10 గ్రాముల చొప్పున సుమారు 440 గ్రాముల డ్రై గంజాయి ఉండినది. తదుపరి సదరు వ్యక్తులను పరిశీలించగా గతంలో పాత నేరస్తుడైన ఈడిగ శ్రీనివాసులు గౌడ్ ఎస్ /ఓ రమణ ఆర్ /ఓ టీచర్స్ కాలనీ కర్నూలు గా గుర్తించడమైనది. తదుపరి మరో వ్యక్తిని పరిశీలించగా అతని పేరు బండ శ్రీకాంత్ ఎస్ /ఓ రమేష్ ఆర్/ ఓ చైతన్య నగర్ కర్నూలు వీరి ఇద్దరి వద్ద 440 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని సదరు ఉపయోగించే బొలెరో వాహనాన్ని సీజ్ చేయడం జరిగినది సదరు ముద్దాయిల పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం అయినది ఈ దాడులలో ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ చంద్రహాస్ సబ్ ఇన్స్పెక్టర్ దుర్గా నవీన్ బాబు సిబ్బంది రంగయ్య చంద్రపాల్, రామలింగయ్య మరియు సుదర్శన్ రాజు పాల్గొన్నారు.

## వేధింపులకు గురై ఆత్మహత్య చేసుకున్న రాజేశ్వరీ

- వేధించిన భర్త కృష్ణయ్యకు 7 ఏళ్ల జైలు శిక్ష



**కొలిమిగుండ్ల, సెప్టెంబర్ 16, ప్రభాతవార్తః** కొలిమిగుండ్ల మండల పరిధిలోని చింతలాయపల్లె గ్రామానికి చెందిన నంద్యాల గోపాల్ కుతూరు రాజేశ్వరీని 2006లో అనంతపురం జిల్లా పెద్దపప్పూరు మండలం చాగల్లు గ్రామానికి చెందిన కనకం కృష్ణయ్యతో వివాహం జరిగింది. రాజేశ్వరీని 12 సంవత్సరాలు బాగ చూసుకొని తర్వాత నాలుగు సంవత్సరాల నుండి కనకం రాజేశ్వరీ భర్త కృష్ణయ్య, కృష్ణయ్య చిన్నాయన నారాయణ ఇద్దరు కలిసి అదనపు కట్నం తీసుకురావాలని శారీరకంగా మానసికంగా వేధించేవారని ఆ వేధింపులకు భరించలేక కనకం రాజేశ్వరీ జీవితంపై విరక్తిచెందిన 04-03-2022లో తన స్వగ్రామం చింతలాయపల్లెలో సూపర్‌వాస్మల్ తాగిందని చికిత్స నిమిత్తం తాడిపత్రి ఆసుపత్రిలోచేర్పించారు. ఆసుప త్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక రాత్రి 9 గంటల సమయంలో రాజేశ్వరీ చనిపోయిందని తండ్రి నంద్యాల గోపాల్ 05-03-2022లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొలిమిగుండ్ల ఎస్ఐ హరినాథ్‌రెడ్డి కేసు నమోదుచేయడం జరిగింది. సదరు కేసుకు సంబంధించి 16-09-2025న నంద్యాల జడ్జి తంగమణి ముద్దాయి కృష్ణయ్యకు రూ.2 వేలు జరిమాన, 7 సంవత్సరాలు జైలుశిక్ష విధించినట్లు కోర్టు తీర్పు ఇచ్చిందని కొలిమిగుండ్ల పోలీసులు తెలిపారు.

## వైసీపీ నాయకుడు తండ్రి మృతి

- పరామర్శించిన మాజీ కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లె, సెప్టెంబర్ 16, ప్రభాతవార్తః** బనగానపల్లె పట్టణంలో మంగళవారం పేటకుచెందిన వైసీపీ నాయకుడు సూర కిశోర్ కుమార్ తండ్రి విశాంత్ర అధికారి సూర రామసుబ్బయ్య (78) మంగళవారం మృతిచెందడంతో విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వారి స్వగృహానికి చేరుకొని మృతదేహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈయన వెంట అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి, వైసీపీ నాయకులు నీలి శ్రీనివాసులు, అంబడి రవికుమార్‌రెడ్డి, కైప మురళీమోహన్ రెడ్డి, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా జైలు మరియు మహిళా జైలు తనిఖీ



**కర్నూలు సెప్టెంబర్ 16 ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లా ప్రధాన న్యాయ మూర్తి / జిల్లా న్యాయ సేవాధి కార సంస్థ అధ్యక్షులు జి. కబర్థి మరియు బి. లీలా వెంకట శేషాద్రి ,కార్యదర్శి, జిల్లా న్యాయ సేవాది కార సంస్థ, కర్నూల్ గారు పురుషుల జిల్లా కారాగారము మరియు మహిళ కారాగారామును తనిఖీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా జడ్జి జైలు ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్ ను తనిఖీ చేసి "జైలు ఖైదీలకు ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్స్" గురించి వివరించారు. ఇందులో ఒక అడ్వకేట్, ఒక ప్యారా లీగల్ వాలంటీర్ ఉంటారని, వారు ఖైదీలకు న్యాయ సహాయాలు అందిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా జైలులో ఉన్న ఖైదీలు సత్ప్రవర్తనతో శిక్షను పూర్తి చేయాలని కోరారు. ఖైధి లకు ఎవరికైనా న్యాయవాదులు లేకుంటే ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని తెలిపారు. 70 ఏళ్ళు వయస్సు పై బడిన ఖైధిలకు, అనారోగ్యంతో బాధ పడే వారికి ఉచిత న్యాయ సహాయం అందిస్తామని త్వరగా బెయిల్ మంజూరు అయ్యేలా కృషి చేస్తామని తెలిపారు. ఖైధి లకు అందించే ఆహారాన్ని, రేషన్ ను వారి ఆరోగ్యం గురించి తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు. ఖైధి లను కోర్ట్ వాయిదా లకు కచ్చితంగా హాజరు చెయ్యాలని ఆదేశించారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కర్నూలు వారిని సంప్రదించవచ్చును అన్నారు, లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 పై ప్రచారం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జైలు అధికారులు, లీగల్ ఎయిడ్ న్యాయవాదులు శివరాం మరియు సులోచన మరియు ఖైదీలు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపట్ల.. అప్రమత్తంగా ఉండాలి



- దసరా సెలవుల్లో జాగ్రత్తలు పాటించాలి
- డిఎస్పీ రామాంజినాయక్

**పాములపాడు రూరల్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్తః** సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆత్మకూరు డిఎస్పీ రామాంజినాయక్ అన్నారు. మంగళవారం పాములపాడు మండలంలోని ఎర్రగూడూరు గ్రామంలో జిల్లా ఎస్పీ అదేశాల మేరకు పాములపాడు ఎస్ఐ సురేష్‌బాబు అధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈకార్యక్రమంలో డిఎస్పీ రామాంజినాయక్ ప్రజలకు పలు సూచనలుచేశారు. తెలియని వ్యక్తులు ఫోన్‌చేసి ఓటిపి చెప్పమని అన్‌లైన్ లింకులను క్లిక్‌చేయమని చెప్పినప్పుడు జాగ్రత్తగా ఉండాలని పొరపాటున వాటిని క్లిక్‌చేస్తే మీ అకౌంట్‌లోని డబ్బులు లూటి అవుతాయని తెలిపారు. దసరాల సెలవుల్లో బంధువుల ఊర్లకు వెళ్లెవారు విలువైన అభరణాలు తమ వెంట తీసుకెళ్లాలని తెలిపారు. దొంగతనాలు జరుగుతుంటాయని విలువైన వాటిని వెంట తీసుకెళ్లాలన్నారు. గ్రామాల్లో మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలుంటాయని తెలిపారు. చిన్న చిన్న సమస్యలకు గొడవలు పడరాదన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల ఎంతోమంది మరణించి కుటుంబాలు వీధినపడ్డాయనిమద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదని రహదారి సూత్రాలు పాటించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బందిపాల్గొన్నారు.

# వైద్యం వికటించి వ్యక్తి మృతి

- ప్రైవేట్ ఆసుపత్రిని ముట్టడించిన బంధువులు

**కోడుమూరు, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త ః** స్థానిక ఒక ప్రైవేట్ నర్సింగ్ హోమ్‌లో మంగళవారం రాత్రి వైద్యం వికటించి దాసరి నరహరి (28) అనే యువకుడు మృతి చెందాడు. వివరాలోకి వెలితే ... గత నాలుగు రోజుల కింద కడుపు నొప్పితో బాదపడుతున్న నరహరిని తల్లి నర్సమ్మ, భార్య లీలావతిలు పట్టణంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. ఆ తరువాత ఇక్కడి వైద్యుడు నరహరికి పేగులో గడ్డలున్నాయని వారి బంధువులు తెలిపాడు. అంతే గాక ఈ వ్యాధికి ఆరోగ్యశ్రీ సౌకర్యంను కూడా కల్పిస్తామని చెప్పి అడ్మిషన్ చేయించుకున్నారు. ఈ వ్యాధికి సంబంధించిన ఆపరేషన్ వెంటనే చేయాలని చెప్పి వారి వద్దనుంచి భారీగా నగదును తీసుకున్నట్లు బందువులు తెలిపారు. అనంతరం నరహరికి పేగుకు సంబంధించిన చికిత్స చేశారు. అయితే ఆపరేషన్ చేశాక కూడా వ్యాధి నయం కాలేదు. దీంతో మంగళవారం రాత్రి వ్యాధి తీవ్రత కావడంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న నరహరి బంధువులంతా వెంటనే ఆసుపత్రిని ముట్టడించారు. తన కుమారినికి మెరుగైన వైద్యం అందిస్తామని చెప్పి కాటికి పంపారని ఆగ్రహంతో ఆసుపత్రి ప్రాంగణంలో బందువుల ఆర్తనాదాలతో రోదించారు. వైద్యం పేరుతో దోపిడి చేస్తున్న ఇలాంటి ఆసుపత్రులపై చర్యలు



తీసుకోక పోవడం వల్లే రోగుల ప్రాణాలను కాపాడుకోలేక పోతున్నామని ఇలాంటి వాటిపై తక్షణమే ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకోవాలని బాదితుల గోడును విలపించారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు వెంటనే అక్కడికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు.

# అంతర్‌రాష్ట్ర దొంగల ముఠాను పట్టుకున్న పోలీసులు

- రూ.1.49 కోట్ల విలువైన పందులు, మేకలు స్వాధీనం
- మారుణాయుధాలు, వాహనాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు
- నిందితుల వివరాలను వెల్లడించిన డీయస్పీ హేమలత



**ఆదోనిటౌన్, సెప్టెంబరు16, ప్రభాతవార్త;** జిల్లాలో పశువుల దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ రాష్ట్ర దొంగల ముఠాను వన్‌టౌన్ సీఐ శ్రీరామ్ నేతృత్వంలో పోలీసులు పట్టుకున్నారు. ఈ మేరకు మంగళవారం నిందితుల వివరాలను ఆదోని డీయస్పీ హేమలత వివరించారు. కర్ణాటక రాష్ట్రం సింధనూరుకు చెందిన ఎరుకల ముత్తన్న, భజంత్రి కృష్ణ, సిద్ధు, మల్లికార్జున, చంద్ర, పూసలప్ప, రంగన్న, ఎరుకలి నాగరాజు, హనుమంతు, అర్జున్, మహేష్, సురేష్, వెంకటేష్, లంబదారి శంకర్‌లు రాత్రిపూట పశువులను వాహనాల్లో తరలిస్తూ, అడ్డొచ్చిన వారిపై దొంగలు విచక్షణారహితంగా దాడులు చేసేవారన్నారు. ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో పశువులు దొంగతనాలకు పాల్పడుతూ సొమ్ము చేసుకునే వారన్నారు. మొత్తం 25 మంది ముఠాగా ఏర్పడి దొంగతనాలు చేస్తుండేవారన్నారు.వ ఆరిలో 16 మందిని పోలీసులు పట్టుకోవడం జరిగిందన్నారు. మరో 9 మంది పోలీసులను చూసి పరారైనట్లు తెలిపారు. వారిని కూడా త్వరలోనే పట్టుకుంటామన్నారు. దొంగల నుంచి రూ.1.49 కోట్ల విలువైన 542 పశువులు, పందులు, మేకలు, వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. చాకచక్యంగా దొంగల ముఠాను పట్టుకున్న సీఐ శ్రీరామ్, పోలీస్ సిబ్బందిని డీయస్పీ అభినందించారు.

## రాష్ట్రస్థాయి సెపక్‌తక్రా.. పోటీలకు విద్యార్థులు ఎంపిక

**ఆలూరు, సెప్టెంబరు16, ప్రభాతవార్త;** మండలంలోని హత్తిబెళగల్ గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు రాష్ట్రస్థాయి సెపక్‌తక్రా పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం రామసుబ్బయ్య తెలిపారు. ఈ మేరకు మంగళవారం స్థానిక పాఠశాలలో విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలులోని అవుట్ డోర్ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ పోటీలలో ఎంపికైనట్లు తెలిపారు. బాలుర విభాగంలో పదో తరగతి విద్యార్థులు మౌలాహుసేన్,



వరుణ్‌కుమార్, బాలికల విభాగంలో ఆకాంక్ష, మధులు ఎంపికయ్యారన్నారు. విద్యార్థులు అనంతపురం జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి సెపక్‌తక్రా పోటీల్లో పాల్గొంటారన్నారు. వీరికి శిక్షణ ఇచ్చిన పీడీ చిన్నబాబును అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక కావడం పట్ల విద్యార్థులను ఉపాధ్యాయులు కాసీం, చంద్రశేఖర్‌నాయుడు, నరహరి, అమీరాభాను తదితరులు అభినందించారు.

## జిల్లా శాంతి భద్రతలకు విఘాతం కలగిస్తే ఉపేక్షించం



**నంద్యాల, సెప్టెంబరు 16, ప్రభాతవార్తప్రతినిధి** నంద్యాల జిల్లా శాంతి భద్రతలకు విఘాతము కలగిస్తే ఎంతటి వారినైన ఉపేక్షించేది లేదని జిల్లా యస్పి సునీల్‌షేరాన్, కలెక్టరు రాజకుమారి అన్నారు. రెండు రోజులుగా అమరావతిలో రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్ల సదస్సు కార్యాక్రమము సియం నారాచంద్రబాబునాయుడు అధ్యక్షతన నిర్వహిస్తున్నారు. అందులో బాగంగా రెండవ రోజున శాంతి భద్రతలపై చర్చ కొనసాగుతుండుగా జిల్లాకు నూతనంగా బదలీ అయిన యస్పి సునీల్‌షేరాన్ ఈ సమావేశమునకు కలెక్టరుతో పాటు హాజరు అయ్యారు అయిన ఇటీవల రెండు రోజు క్రితమే నంద్యాల యస్పిగా చార్జి తీసుకున్నారు. అనంతరం వెంటనే సియం సమీక్ష సమావేశమునకు హాజరు అయ్యారు అక్కడ జరిగిన సమావేశము అనంతరము కలెక్టకరు యస్పి ఒక ప్రకటనలో మాట్లాడుతూ జిల్లా శాంతి భద్రతలకు విఘాతము కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించే ప్రసక్తి లేదన్నారు.

## మోదీ పుట్టినరోజు మహోత్సవం

- నంద్యాలలో బిజెపి సేవాతుపాన్
- అభిరుచి మధు నేతృత్వంలో వైభవం
- సెప్టెంబరు 17 నుంచి అక్టోబరు 2వరకు మహా సేవా పర్వం



**నంద్యాల, సెప్టెంబరు 16, ప్రభాతవార్త ప్రతినిధి** జుప్రధాని నరేంద్రమోదీ పుట్టినరోజు సందర్భంగా నంద్యాలజిల్లా బిజెపి సేవాపక్ష వారోత్సవం పేరిట విస్తృత స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ మహా సేవాపర్వానికి జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచిమధు నేతృత్వం వహిస్తున్నారు మంగళవారం నిర్వహించిన జిల్లా కార్యశాలలో సమావేశంలో అభిరుచిమధు మాట్లాడుతూ మోదీ నేతృత్వాన్ని ప్రజల్లోకి చేర్చేందుకు ప్రతి కార్యకర్త నిబద్ధతో కృషి చేయాలని పిలుపు నిచ్చారు. సేవే మాకు పండుగ -సేవే మాకు శక్తి అని స్పష్టం చేశారు. సెప్టెంబరు 17న ప్రధాన ఆకర్షణలు, మోదీకి ఘనమైన పాలాభిషేకం, రక్తదానశిబిరాలు-యువతలో ఉత్సాహం, పేదలకు పాలు, బ్రెడ్డు, పండ్లు, దుప్పట్లు పంపిణీ, మహిళలకు చీరెలు పంపిణీ, స్వచ్ఛతా అభియాన్ పాఠశాలలు, ఆసుపత్రులు, దేవాలయాలు, పార్కుల్లో శుభ్రతా కార్యక్రమాలు, కార్యకర్తల ఏకతా ప్రదర్శన ఉంటుందన్నారు. 36మంది మండల అధ్యక్షులు, 7మంది అసెంబ్లీ కన్వీనర్లు, 17మంది జిల్లా కమిటీ సభ్యులు ప్రతి కార్యక్రమంలో ముందుండి పాల్గొననున్నారన్నారు. జిల్లా నలుమూలల నుంచి వందలాది కార్యకర్తలువచ్చి సేవాతుపాన్‌కు బలం చేకూరుస్తున్నారన్నారు. ప్రదాని మోదీ జన్మదినోత్సవాన్ని ప్రజల కోసం సేవా పండుగగా మార్చుదాం, పేదల కళ్లలో ఆనందం పూయించడం,అవసరమైన వారికి అండగా నిలవడం అదే మోదీకి నిజమైన బహుమతి అని అభిరుచి మధు పిలుపునిచ్చారు.

## నేషనల్ కాన్ఫరెన్స్ లో కర్నూల్ మెడికల్ కాలేజీకి మొదటి బహుమతి



**కర్నూల్ హాస్పిటల్ సెప్టెంబర్ 16 ప్రభాతవార్త :** నేషనల్ కాన్ఫరెన్స్ లో కె.యం.సి పీడియాట్రిక్ సర్జరీ పి.జి కి మొదటి బహుమతి... జాతీయస్థాయిలో కోయంబత్తూరులో ఇటీవల నిర్వహించిన పీడియాట్రిక్ సర్జరీ విభాగపు నేషనల్ కాన్ఫరెన్స్ , స్పూకాన్ ఎస్ పి యు సి ఓ ఎన్ యందు కర్నూల్ మెడికల్ కాలేజీ యందు చదువుతున్న పీడియాట్రిక్ సర్జరీ విభాగపు పీజీ ద్వితీయ సంవత్సరము విద్యార్థిని డా. ప్రియాంక ఇ పోస్టర్ విభాగం లో జాతీయ స్థాయిలో మొదటి బహుమతి సాధించటం పట్ల అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కే.చిట్టి నరసమ్మ సదరు విద్యార్థిని మరియు పీడియాట్రిక్ సర్జరీ విభాగపు అధిపతి డా. శివకుమార్ ను వారి విభాగపు వైద్యులను అభినందించారు. డా. ప్రియాంక ను ఆదర్శంగా తీసుకో వాలని జాతీయ స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకి ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు.

## శ్రీమఠం హుండీ ఆదాయం రూ.3.5 కోట్లు

**మంత్రాలయం, సెప్టెంబరు16, ప్రభాతవార్త;** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠానికి సెప్టెంబర్ నెలకుగానూ రూ.3,50,17,143 హుండీ ఆదాయం వచ్చినట్లు శ్రీమఠం మేనేజర్ ఎస్.కె.శ్రీనివాసరావు మంగళవారం విలేకరులకు తెలిపారు. 27 రోజులకు గానూ భక్తుల కానుకల రూపంలో సమర్పించినట్లు పేర్కొన్నారు. ఇందులో బంగారు 138 గ్రాములు కాగా వెండి 98 గ్రాములు వచ్చినట్లు స్పష్టం చేశారు. ఈ నగదును శ్రీ మఠం బ్యాంకు ఖాతాలో జమ చేశారు.